
కాచిగూడ లింగంపల్లి చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్‌యాదవ్ తదితరులు


ముషీరాబాద్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్


బాగ్‌అంబర్‌పేటలో జాతీయ జెండా ఆవిష్కరణలో మాజీ ఎంపీ వీహెచ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు


బాకారంలో రిపబ్లిక్‌డే వేడుకల్లో రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె. రవిచారి, బీజేపీ నేతలు

ఘనంగా గణతంత్ర వేడుకలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ప్రభుత్వాధికారులు తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రాంనగర్ మీసేవ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. - ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)


ఇందిరాపార్కు చౌరస్తాలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, కార్పొరేటర్ జి. రచనశ్రీ తదితరులు


సంజీవయ్య నగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, ప్రవీణ్, ఉమాకాంత్ తదితరులు


నింబోలిఅడ్డ వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి


భోలక్‌పూర్‌లో జెండా ఆవిష్కరణలో బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సీకే శంకర్‌రావు తదితరులు


ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జాతీయ పతాకం ఆవిష్కరించి వందనం చేస్తున్న నల్లకుంట కార్పొరేటర్ అమృత, బీజేపీ నేతలు


ముషీరాబాద్ బ్రహ్మంగారి దేవాలయం వీధిలో జెండా ఆవిష్కరణలో ఏసీపీ జైపాల్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు పి. అశోక్ చారి, పవన్ తదితరులు


సుందరయ్య పార్కులో జెండాను ఆవిష్కరిస్తున్న వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఆర్. వివేక్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామిగౌడ్


అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తహసీల్దార్ భిక్షపతి తదితరులు


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్, ఉమేష్ తదితరులు


నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఓయూ ఏసీపీ సైదయ్య తదితరులు


రాంనగర్ చౌరస్తాలో జరిగిన గణతంత్ర వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకురాలు సినీ నటి కవిత, నాయకుడు పూసరాజు తదితరులు


భరతమాత వేషధారణలో చిన్నారి


కవాడిగూడ తాళ్లబస్తీలో జాతీయ పతాకం ఆవిష్కరించి వందనం చేస్తున్న గాంధీనగర్ ఏసీపీ కె. రవికుమార్ తదితరులు


ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణలో ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఎస్ఐలు, సిబ్బంది


అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకం ఎగురవేస్తున్న సీఐ అశోక్


ముషీరాబాద్ శివాలయం చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ తదితరులు


ఆస్త భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాంనగర్‌లో ప్రదర్శించిన జాతీయ జెండా


కార్మిక కమిషనరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ గంగాధర్ తదితరులు


తిలక్‌నగర్‌లో గణతంత్ర వేడుకల్లో మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్ తదితరులు


బర్కత్‌పురలో జాతీయ జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు తదితరులు


గోల్నాక డివిజన్ లక్ష్మీనగర్ నల్లపోచమ్మ దేవాలయ రోడ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


టీఆర్‌టీ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో జీహెచ్ఎంసీసర్కిల్ 15 డీఎంసీ డా.తిప్పర్తి యాదయ్య, దోనేటి సత్యం


కవాడిగూడలో గణతంత్ర వేడుకల్లో తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు


హరియాణా గవర్నర్ దత్తాత్రేయ ఇంటి వద్ద జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి, నేతి రాజేశ్వర్‌రావు తదితరులు

చదువు నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

నల్లకుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆధిపత్య భావజాలం లేకుండా ఉండడం, సంస్కారం, సాటి మనిషి పట్ల జాలి, దయ కలిగి ఉండడం విద్యార్థులకు అవసరం అని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. చదువు నిరంతర ప్రక్రియ అన్నారు. శుక్రవారం న్యూనల్లకుంటలో బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తత్వశాస్త్రాన్ని అర్థ చేసుకోవడంతో పాటు సామాజిక పరిణామాలను అధ్యయనం చేసే దృక్పథం నేటి యువతకు అవసరమన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ విశ్రాంత రీజనల్ మేనేజర్ పీఆర్‌వీ రామచంద్రరావు, తెలంగాణ అడ్మిషన్ ఫీ రెగ్యులేటరీ కమిటీ కన్సల్టెంట్ వేముల రామారావును సత్కరించారు.

రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులకు పదివేల నగదు బహుమతి

బర్కత్‌పుర, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న నిజాం కళాశాల విద్యార్థులకు పదివేల చొప్పున నగదు బహుమతి అందజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా తెలిపారు. డిగ్రీ చదువుతున్న ఇద్దరు ఎన్‌సీసీ విద్యార్థులు టి.విజయ్, బి.స్రవంతి మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్నారన్నారు. శుక్రవారం నిజాం కళాశాలలో రాజ్యాంగం విలువలు - దేశ ప్రగతి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాళేశ్వరం' అవినీతిపై సీఐడీతో విచారణ జరిపించాలి

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సీఐడీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి వేణుగోపాల్‌గౌడ్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు జీనత్‌బేగం మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కులమతాలతో సాధించేదేమీ లేదు : జస్టిస్ రాధారాణి

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కులమతాలతో సాధించేదేమీ లేదని, కులాంతర, మతాంతర వివాహాలతోనే నూతన సమాజం నిర్మితమవుతుందని హైకోర్టు జస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి పేర్కొన్నారు. కులనిర్మూలన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కులో కులాంతర, మతాంతర వివాహితుల మేళాలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కులనిర్మూలన సంఘం డైరీ ఆవిష్కరించి, కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న పలువురిని సన్మానించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, కుల నిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండీ వహీద్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపసంచాలకులు డాక్టర్ ఎస్‌వీ సత్యనారాయణ, మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం), కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్ నుంచి ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు రాయల చంద్రశేఖర్, టి. సాగర్, పశ్యపద్మ, కార్మిక సంఘాల నాయకులు పాలడుగు భాస్కర్, జె. వెంకటేష్, రమ, సూర్యం, జక్కుల వెంకటయ్య, ఐఎఫ్‌టీయూ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కేంద్ర పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుంటామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా.. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 16 వరకు కేంద్ర ప్రభుత్వ



ర్యాలీలో రైతు, కార్మిక సంఘాల నేతలు

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తామని, ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ నిర్వహిస్తామని తెలిపారు. ర్యాలీలో రైతు సంఘాల నాయకులు భిక్షపతి, వెంకన్న, ప్రసాద్, జానీపాషా, భరత్, కె. కాంతయ్య, ఎం. శ్రీను, ఎస్ఎల్ పద్మ, అనురాధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

'పద్మశాలీలు ఐకమత్యంగా ముందుకు సాగాలి'

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా రాణించాలంటే పద్మశాలీలందరూ ఐకమత్యంగా ముందుకు సాగాలని పలువురు వక్తలు అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కులో నిర్వహించిన పద్మశాలి రాజకీయ చైతన్య వేదికలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ఉద్యోగ సంఘం అధ్యక్షుడు మార్త రమేష్, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అతినగరం సుధేష్‌నేత, సినీ హీరో బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పద్మశాలీలు రాణించేందుకు సంఘాలకు అతీతంగా పోరాటం చేయాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి భైరి మనోహర్, మహిళా అధ్యక్షురాలు బోనం ఉర్మిళ, కోశాధికారి సోమ సతీష్‌కుమార్, కార్యదర్శి నిర్మల, యువజన విభాగం అధ్యక్షులు సింగాడె శ్రీధర్, బన్నీ, ఉపాధ్యక్షులు శేరిపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మేళాకు విశేష స్పందన

ఇందిరాపార్కులో శుక్రవారం నగర కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి మేళా నిర్వహించారు. మేళాకు విశేష స్పందన వచ్చిందని అధ్యక్షుడు బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు, వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ పాల్గొని మేళా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కమిటీ ఉపాధ్యక్షులు అనంతరాములు, ప్రధాన కార్యదర్శి పి. నాగమూర్తి, సంయుక్త కార్యదర్శి పి. సుదర్శన్, కోశాధికారి సీహెచ్ జానయ్య, సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

'కుర్తాళం సిద్ధేశ్వర పీఠం సేవలు అభినందనీయం'

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు కుర్తాళం సిద్ధేశ్వర పీఠం చేస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి ప్రత్యంగిరా మహా యాగంలో భాగంగా శుక్రవారం సామూహిక సౌందర్య లహరి పారాయణం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీధర్‌రావుకు సిద్ధేశ్వరానంద భారతి స్వామి జ్ఞాపిక అందజేసి ఆశీర్వదించారు. రిపబ్లిక్ డే సందర్భంగా స్వామి జాతీయ పతాకం ఆవిష్కరించి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. రమ్యానంద భారతి స్వామి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి

చిక్కడపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలని 2022-23 సంవత్సరంలో జాతీయస్థాయి నెంబర్ 1 లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కొటికె విఠల్ అన్నారు. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(అవోపా) హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సంస్థ కార్యాలయంలో 25 మంది ప్రతిభగల విద్యార్థులకు రూ. 3 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

'నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలి'

రాంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శుక్రవారం లేఖ రాశారు. శుక్రవారం బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో సమర్థులైన నాయకులకు పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఫలక్‌నుమా-ఉప్పుగూడ స్టేషన్ల మధ్య 50 ఏళ్ల వయస్సుగల వ్యక్తి పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గణతంత్ర దినోత్సవం రోజున అక్రమంగా మద్యం విక్రయం

బర్కత్‌పుర, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం రోజున నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని కాచిగూడ పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి 20 క్వార్టర్, 90 ఎంఎల్ సీసాలు 21 స్వాధీనం చేసుకున్నారు. కాచిగూడ మోతీలాల్‌నెహ్రూనగర్‌కు వెళ్లే దారిలో భాగ్యలక్ష్మి వైన్‌షాప్ పక్కన చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎం. మణికంఠ అధిక ధరకు మద్యం విక్రయిస్తున్నాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.